నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 8

ముత్యంపేటలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గోవర్ధన్



## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు
- 24 గంటల ఉచిత విద్యుత్ కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

8లో..

## నేడు కేటీఆర్ రోడ్‌షో



- భిక్కనూర్, బీబీపేటలో పర్యటన
- ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు కార్యక్రమాలు

8లో..

## ఆలోచించి ఓటు వేయండి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షిండే

- సుగ్గికి వచ్చిన వారిని నమ్మొద్దు
- నేను ఇక్కడే పుట్టి.. ఇక్కడే పెరిగా..
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- మద్నూర్ మండలంలో జోరుగా ప్రచారం

వివరాలు 3లో

**కాంగ్రెసోళ్లకు** ఎద్దు తెల్వదు.. ఎవుసం తెల్వదు.. ఏది వడితే అదే మాట్లాడుతుండ్రు. మూడు గంటల కరెంట్ ఇస్తారట. ఇప్పుడున్న మోటర్లను పీకి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాల్నట. కాంగ్రెసోళ్ల తెలివి ఏడిసినట్లుందని రైతులు మండిపడుతున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన మూడుగంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్ల వ్యాఖ్యలపై కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు. 'మునుపు కరెంట్ సక్కగ ఇయ్యకనే మమ్మల్ని ఆగం జేసిండ్రు. నోటికాడికొచ్చిన పంటల్ని ఎండవెట్టిండ్రు.. పొద్దుగాళ్ల, పొద్దిక్కి తోట్లనే జాగారం జేపిచ్చినోళ్లు కాంగ్రెసోళ్లు. తెల్లందాక బాయిల కాడనే పడిగాపులు కాసిన దినాలు యాదికత్తనే భయమైతది. ఇప్పుడు మళ్ల మూడు గంటల కరెంట్ అని మమ్ముల్ని ముంచనికే అత్తుండ్రు. ఉన్న మోటర్లు పీకేసి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమండ్రు.. కరెంట్ సక్కగా ఇత్తమని చెప్పే సోయిలేదు గానీ పనికి రాని మాటలు చెబుతుండ్రని' అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను నమ్మేది లేదు.. కేసీఆర్ చేసిన మేలును మరిసేది లేదని కర్షకులు స్పష్టంగా చెబుతున్నారు. రైతులను నిండా ముంచిన కాంగ్రెస్‌కు ఓటేయబోమని, 24 గంటల ఉచిత కరెంట్‌ను పోగొట్టుకునేది లేదని పేర్కొంటున్నారు.

– నిజామాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



### కాంగ్రెసోళ్లకు ఎవుసం గురించి తెలుసా..?

**రేవంత్‌రెడ్డి** మూడు గంటల కరంట్ అంటుండు. 10హెచ్‌పీ మోటర్లు అంటుండు.. అసలు ఎవుసం గురించి కాంగ్రెసోళ్లకు ఏమన్న ఎరుకేనా? ఎన్ని ఎస్పర్ల మోటర్ నడిస్తే ఎంత పొలం పారుతదో తెలుస్తదా? కాంగ్రెస్ హయాంల కరెంటు కోసం ఎంత గోసవడ్డం... గది మర్శిపోతమా..? ఎలచ్చన్లు రాంగనే మల్లా రేవంతం కథలు చెబుతుండు. మూడు గంటల కరంటు మస్తు అయితదని.. దస్ హెచ్‌పీ మోటర్ తోటి గంటకు ఎకరం పారుతదని అంటుండు. మరీ దస్ హెచ్‌పీ మోటర్లను ఎవ్వాళ్లు కొనిస్తరు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే ఆగమైతం. కేసీఆర్ గవర్నమెంట్‌లో రంది లేకుండా ఎవుసం జేసుకుంటున్నం.

-కుర్మ బీరప్ప, రైతు, పాత బాన్సువాడ

# రేవంతం నీ కథ సమాప్తం!

- మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్
- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలన్న కాంగ్రెస్ నేత
- రేవంత్‌రెడ్డిపై అన్నదాతల మండిపాటు
- సాగుకు మూడు గంటల కరెంట్ సరిపోతదా..
- ఎన్నడన్న ఎద్దు వట్టినవా.. ఎవుసం చేసినవా..?
- 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌కే ఓటేస్తామంటున్న రైతులు



టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై రైతుల ఆగ్రహం

-వివరాలు 8 లో..